ఒక చిన్న కంపనం వేనవేల ప్రకంపనాలైన వేళ, ఒక చిన్న చుంబనం వేనవేల మురిపాల సమానమైన వేళ, ఒక చిన్న ఆలింగనం జీవితకాల బంధ(న)మైన వేళ... ఈ అనుభవం శాశ్వతమై, ఈ అనుభూతి అమరత్వమై వెన్నెల సాక్షిగా పందిరి మంచం వేదికైతే, చలి రాయబారం నడిపే క్షణాన, నీ వక్షం హంసతూలికా తల్పమై, నీతో సమాగమం అమృతప్రాయమైన వేళ... ఇచ్చికంగా, ఖచ్చితంగా ఇది సరసాల వేళే... రఘూముచేజారక ముందు జాగుసేయక రా...

★ ★ ★

నలభై రెండేళ్ల వీణాపాణి చాలా టెన్షన్ ఫీలవుతున్నాడు. ఒక రకమైన ఉద్వేగం అతని మొహంమీద స్వేదమైంది. అప్పుడప్పుడు గోడ గడియారం వైపు చూస్తున్నాడు. ఈవేళ తొందరగా ఇంటికి వెళ్లాలి. అలా అని ఈ రోజు పెళ్లిరోజు కాదు, తన బెటర్‌హాఫ్ బర్త్‌డే కాదు. నిజం చెప్పాలంటే ఏ విశేషమైన రోజు కాదు. అయినా వెళ్ళాలి.

దానిక్కారణం రాత్రి నీరజ తనతో కాసిన పందెం. ఆ పందెం గుర్తొస్తే చాలు ఒక విధమైన ఉద్వేగం, ఉద్విగ్నమై అతని శరీరంలో చిన్న చిన్న కంపనాలను సృష్టిస్తోంది.

అసలు రాత్రేం జరిగింది?

★ ★ ★

వీణాపాణి సీరియస్‌గా పుస్తక పఠనంలో మునిగిపోయాడు. కిచెన్ పని పూర్తిచేసుకుని, కిచెన్ గౌనులో నుంచి పింక్ కలర్ వెల్వెట్ నైటీలోకి మారి బెడ్‌రూంలోకి వచ్చింది నీరజ.

ఓసారి భర్తవైపు చూసి చిన్నగ నిట్టూర్చి, భర్త పక్కనే మంచమ్మీద సెటిలైంది.




# చీర(కని)కట్టు

"ఏం చదువుతున్నారండీ?" అడిగింది నీరజ.

"బిజినెస్ మేనేజ్‌మెంట్" వీణాపాణి సమాధానం.

## ముచ్చర్ల రజనీశకుంతల

చిన్నగా నవ్వి అంది విరజ ''లైఫ్‌ని ఎలా మేనేజ్ చేయాలో, వైఫ్‌ని ఎలా మెయింటెయిన్ చేయాలో తెలియదుగానీ బిజినెస్ మేనేజ్‌మెంట్ చదువుతున్నారా?''

దెబ్బతిన్నట్టు భార్యవైపు చూసి ''అంటే...?'' అని అడిగాడు.

''నా దృష్టిలో బిజినెస్ మేనేజ్‌మెంట్ మగాడు ప్యాంటు వేసుకున్నంత సులభం. కానీ లైఫ్‌ని మేనేజ్ చేయడం, వైఫ్‌ని మెయింటెయిన్ చేయడం అంటే అమ్మాయి చీర కట్టుకున్నంత కష్టం'' విరజ చెప్పింది.

''అంటే బిజినెస్ చేయడం కంటే చీర కట్టుకోవడమే కష్టమా?'' ఈసారి వీణాపాణి గొంతులో కొద్దిపాటి ఆశ్చర్యం, ఉక్రోషం సమ్మిళితమైంది.

''ఖచ్చితంగా...! చీర కట్టుకోవడం ఓ ఆర్ట్. ఓ యజ్ఞం. అది తెలియకే మా ఆడాళ్ల మీద జోకులేస్తారు. ఫస్ట్ షోకు తయారవ్వడం మొదలెడితే సెకండ్‌షోకు మా అలంకరణ పూర్తవుతుందని సెటైర్స్. ఒక్కసారి మీరు చీర కట్టుకుని చూడండి'' అంది భర్త రియాక్షన్‌ని గమనిస్తూ.

ఆ క్షణం భార్య ప్రశ్నకు సమాధానం ఎలా చెప్పాలో అర్థం కాలేదు.

'నేను చీర కట్టుకుని చూడ్డమా?' అతనికి కోపం కన్నా, విస్మయమే ఎక్కువ కలిగింది. ఆ ఆలోచన చిత్రవిచిత్రాల వైరుధ్య, వైవిధ్యాల మధ్య నలుగుతోంది.

''పోనీ... ఓసారి నాకు చీరకట్టి చూడండి. నేను చీర కట్టుకున్న సమయం కన్నా తక్కువ సమయంలో నాకు చీర కట్టండి.'' అంది అతడ్ని రెచ్చగొడుతున్నట్టుగా.

''వై నాట్. అయిదు నిముషాల్లో చుట్టబెడతాను'' అన్నాడు బెట్టింగ్‌గా.

''ఏంటి లుంగీలానా?'' అంది ఆమె వస్తోన్న నవ్వుని ఆపుకుంటూ.

''నీకన్నా బాగా నేను చీర కడతాను. బెట్.'' అన్నాడు పౌరుషంగా.

''అయితే మీకు ఇరవై నాలుగ్గంటలు టైం ఇస్తున్నాను. ఈలోగా చీర ఎలా కట్టాలో నేర్చుకోండి. మీ స్టెనోను సలహా అడిగినా నాకేం అభ్యంతరం లేదు'' అంది విరజ.

''నాకెవ్వరి సహాయం అక్కర్లేదు. చీర కట్టడం కూడా ఓ విద్యేనా? ఎన్ని సంవత్సరాలుగా లుంగీ కట్టుకోవడం లేదు'' చాలా తేలిగ్గా అనేసాడు.

అలా వాళ్ల టాపిక్ చీర కట్టడం అనే బెట్ దగ్గర ఆగిపోయింది.

ఆ రాత్రంతా భార్యకు ఎలా చీర కట్టాలి? అన్న విషయమే ఆలోచిస్తూ, మనీ క్రైసిస్ అనే చాప్టర్ చదవడం మరిచిపోయాడు వీణాపాణి. అతనిప్పుడు రొమాంటిక్ క్రైసిస్‌లో పడిపోయాడు.

★ ★ ★

''సార్...'' స్టెనో వచ్చింది.

ఏమిటన్నట్టు చూసాడు వీణాపాణి.

''చెన్నై షోరూం వాళ్లకు లెటర్ డిక్టేట్ చేస్తానన్నారు''

వీణాపాణి స్టెనో వైపు చూసాడు. ముప్పయి, ముప్పై అయిదు మధ్య ఉంటుంది ఆమె వయసు. మంచి పర్సనాల్టీ. అది కాదు అతను గమనిస్తున్నది. ఆమె చీరకట్టు వంక చూస్తున్నాడు. చాలా ప్రొవోకేటింగ్‌గా ఉంది. బొడ్డు కిందకి చీరకడితే చాలామందికి నప్పదు. కానీ స్టెనో మాత్రం అలా చీరకట్టడం వల్లే అందంగా ఉందేమో అనిపించింది.

ఒక్క క్షణం చిన్న ఉలికిపాటు కలిగింది. ఎప్పుడూ అమ్మాయిల గురించి ఈ యాంగిల్‌లో ఆలోచించని తను ఇవ్వాళ ఇలా ఆలోచిస్తున్నాడేమిటి?

## బెస్ట్ ఫ్రెండ్

సినిమాల కోసం కొంతమందిని స్నేహితులుగా చేసుకోకతప్పదు. అవసరార్థం అంకురించే ఈ స్నేహాలు కలకాలం ఉండవు. అయితే కొంతమంది హీరోయిన్స్ కొంతమంది హీరోల పట్ల ప్రత్యేకంగా ఆకర్షితులవుతుంటారు. అమెరికాలో చదువుకుని ఇండియా కొచ్చి అటు బాలీవుడ్‌లో, ఇటు టాలీవుడ్‌లో హాట్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్న అమీషాపటేల్ అక్షయ్ ఖన్నా, సన్నీడియోల్, బాబీ డియోల్. అజయ్ దేవ్‌గన్‌లే తనకి బెస్ట్ ఫ్రెండ్స్ అంటోంది. అందులోనూ అక్షయ్‌ఖన్నా అంటే ఆమెకెంతో అభిమానమట. 'నా కెరీర్ గురించి సలహాలిస్తుంటారు. ఆయన అభిప్రాయాల్ని నేనెంతగానో అభిమానిస్తాను' అంటోంది అమీషా.



నిజానికి అతనికి వ్యాపారమే ప్రపంచం. కానీ ఈ క్షణం అతని ప్రపంచం మరోలా ఉంది. రాత్రి భార్య అన్న మాటలు గుర్తొచ్చాయి.

''చీర ఎలా కట్టాలో మీ స్టెనోని అడిగినా అభ్యంతరం లేదు''

పోనీ స్టెనోని అడిగితే...

చిన్న ఇబ్బందితో కూడిన ఫీలింగ్.

స్టెనో బాస్ మూడ్‌ని గమనిస్తూనే ఉంది.

''ఎనీ ప్రాబ్లెం సార్?'' అడిగింది.

''నథింగ్... ఏమీ లేదు...'' అని ఆగి ఓసారి స్టెనో వంక చూసి- ''యూకెన్ గో'' అన్నాడు.

స్టెనో వెళ్లబోతూంటే పిలిచి అడిగాడు- ''చిన్న ఫేవర్ చేయాలి''

''విత్ ప్లజర్... అడగండి సార్''

''నాకు...నా...కు..''

''చెప్పండి సార్''

''చీర ఎలా కట్టాలో చెప్పాలి''

ఒక్క క్షణం అపనమ్మకంగా, ఆశ్చర్యంగా చూసింది బాస్ వైపు.

ఎప్పుడూ లెటర్స్, ఆర్డర్స్, బిజినెస్ డిటెయిల్స్, కాన్ఫరెన్స్, డిస్కషన్స్ తప్ప మరోటి తెలియని ఛైర్మన్.

రెండో క్షణం తేరుకుని చిరునవ్వుతో అడిగింది.

''మీ వైఫ్‌తో పందెం కాసారా సార్?''

''నీకెలా తెలుసు?'' ఆశ్చర్యపోతూ అడిగాడు.

''ఎక్స్‌పెక్ట్ చేసాను'' అని, ఓ పది నిముషాలు చీర ఎలా కట్టాలో డెమాన్‌స్ట్రేట్ చేసి చూపించింది. ఆ ప్రయత్నంలో అతని వేళ్ళు ఆమె పొట్ట మీద, నడుమ్మీద తగులుతూ ఉన్నాయి. ఏదో ఫీలింగ్... మరేదో క్లాష్...

స్టెనో వెళ్ళిపోయింది. ఆ క్షణం బాస్ కోరిన హెల్ప్‌ను ఓ ఫ్రెండ్‌గా ఫుల్‌ఫిల్ చేసింది. స్టెనో వెళ్తూంటే మనస్ఫూర్తిగా చెప్పాడు వీణాపాణి-''థాంక్యూ స్టెల్లా. యూ ఆర్ మై గుడ్ ఫ్రెండ్''

★ ★ ★

రాత్రి పది గంటలు.

బెడ్‌రూంలోకి ఎంటరైంది విరజ.

అప్పటికే ఆ రూంలో అంతా రొమాంటిక్‌గా సెటప్ అయి ఉంది. అగరొత్తులు పరిమళాలు వెదజల్లుతున్నాయి. ఎలక్ట్రిక్ రొమాంటిక్ వాటర్‌ఫాల్స్ ఆన్ అయ్యాయి. మల్లెపూలు, సన్నజాజులు విచ్చుకుని ఆహ్వానం చెబుతున్నాయి.

సిద్ధంగా ఉన్నాడు వీణాపాణి. అతని చేతిలో అంతక్రితమే ఎస్వీ సిల్క్స్‌లో కొన్న ఖరీదైన ఫ్యాన్సీ చీర రెడీగా ఉంది.

''మన పందెం కోసం ఎస్వీ సిల్క్స్ షాప్‌లో కొత్త చీర కొనుక్కొచ్చాను. రోజూ నువ్వు కట్టుకునే చీరనే కడితే స్పెషాల్టీ ఏముంటుంది?'' అన్నాడు వీణాపాణి.

విరజ అతని ముందు బుద్ధిగా నిలబడింది. వీణాపాణి చేతులు వణుకుతున్నాయి. చాలా రోజుల తర్వాత, ఆ మాటకొస్తే చాలా నెలల తర్వాత భార్య ఒంటిమీద చేయి వేసాడు. బిజినెస్, పార్టీలు, కొత్త బ్రాంచ్‌లు, గెట్ టు గెదర్‌లు... ఈ హడావిడిలో భార్య సాంగత్యాన్ని మరిచిపోయి చాలా కాలమే అయింది.

భార్య ఒంటిమీద ఉన్న సింగిల్ పీస్ పింక్ కలర్ నైటీ కుప్పలా ఆమె శరీరం మీద నుంచి జారిపడిపోయింది.

ఒక్క క్షణం కన్నార్పడం మరచిపోయాడు. పెళ్ళయి పదహారేళ్ళు దాటినా ముప్పయ్యారేళ్ళ వయసులో కూడా చెక్కుచెదరని అందంతో ఉంది. తను ఇన్నాళ్ళూ ఈ అందాన్ని మిస్సయ్యాడా?

''చలితో ఒంటిమీద బట్టల్లేక ఛస్తాను. ముందు చీర కట్టండీ'' అంది విరజ భర్త మొహంలోని ఎక్స్‌ప్రెషన్స్ గమనిస్తూ.

ప్యాకెట్‌లోని చీర తీసి ఆమె ఒంటికి చుట్టబెట్టాడు.

''హలో... ఇలా చీర చుట్టేస్తే నడుముకి ఓ బెల్ట్ పెట్టుకోవాలి'' అంది విరజ.

వెంటనే నాలిక్కర్చుకుని బీరువాలో నుండి పెట్టీకోట్ తెచ్చాడు.

★ ★ ★

చీరను విరజ ఒంటికి చుడుతూంటే, ఆమె శరీరాన్ని తనే చుట్టేస్తోన్న ఫీలింగ్. అతని చేతివేళ్ళు చీర కుచ్చెళ్ళను దోపుతుంటే ఒక క్షణం తీవ్రమైన ఉద్వేగానికి లోనయ్యాయి. ఆమె పొట్టని, నడుముని, జఘనాన్ని... అలా... అతని స్పర్శ... అలవోకగా మొదలై అలా అలా... అలలై... ఆమె శరీరాన్ని చుట్టుముడుతోంది.

అప్పటివరకూ చీర చుట్టడమనే 'సవ్యదిశ'లో వెళ్ళిన అతను ఇప్పుడు చీర విప్పే 'వ్యతిరేక' దిశలోకి వెళ్లాడు. ఇంత అందాన్ని, ఈ రాత్రి చీరకట్టి దాచిపెట్టడమా? అతని మనసు, శరీరమూ అందుకు ఒప్పుకోలేదు.

''ఈ రాత్రికి చీర కట్టడంలో నేను ఓడిపోయాను'' అంటూ చీరను ఓ మూలకు గిరాటేసి తనే ఆమెను చీరలా చుట్టుకుపోయాడు.

పెళ్ళయిన పదహారేళ్ళ తరువాత మొదటిసారిగా వ్యాపార ప్రపంచాన్ని విస్మరించి, తన బెటరాఫ్‌తో శృంగార ప్రపంచంలోకి ఎంటరయ్యాడు.

ఆర్థిక లావాదేవీలకన్నా, ముద్దుముచ్చట్ల లావాదేవీలు అతనికిప్పుడు కిక్కుని ఇస్తున్నాయి.

ఆమె పలుచటి పొట్టమీద ఎన్నిసార్లు ముద్దు పెట్టుకున్నాడో అతనికే తెలియదు. పట్టుకుంటే జారిపోయే ఆమె భుజమ్మీద ఎన్ని ముద్దుల ముద్రలు వేసాడో... ఆమె వక్షం అతనికి హంస తూలికా తల్పమైంది.

అతనిలో ఉద్వేగం తాలూకు ఉద్రేకం, ఉద్విగ్నత తాలూకు వివశత్వం... అతని పెనవేతలో సర్పసమాగమమే కనిపిస్తోంది.

చిన్న పందెంతో మొదలైన ఉద్ధృతి, అనుభూతి వరకూ విస్తరించి, అనుభవం తాలూకు మహోధృతిలో ఉరకలెత్తి, సుతిమెత్తని సాన్నిహిత్యంలో ఐక్యమైంది. అనుభవైకవేద్యమైన సమాగంతో పునీతమైంది.

అలా తెల్లవార్లూ అతను నిద్రపోలేదు. విరజను నిద్రపోనివ్వలేదు. తెలతెలవారుతుండగా ఆమె వక్షభాగమ్మీద సేదతీరుతూ ''ఈరోజు రాత్రి కూడా మన పందెం కంటిన్యూ అవుతుంది'' అన్నాడు మత్తుగా.

అతని వీపుని చుట్టేస్తూ భర్త చెవికొసని పంటి మధ్య బిగిస్తూ అంది-

''చీర కట్టుకోవడంకన్నా విప్పేక తిరిగి కట్టుకోవడానికే చాలా సమయం పడుతుందని అనుభవపూర్వకంగా అర్థమైంది''

★ ★ ★

ఉదయం భర్త ఆఫీసుకి వెళ్లేక, స్టెల్లా సెల్‌కి ఫోన్ చేసి చెప్పింది విరజ.

''థాంక్యూ స్టెల్లా. మా మధ్య పెరిగిన రొమాంటిక్ గ్యాప్‌ని, చిన్న పందెం ఐడియా చెప్పి మా మధ్య ఇంటిమసీని పెంచినందుకు.''

''మనమే ఆ దేవుడికి థాంక్స్ చెప్పాలి మేడమ్. చీర కట్టుకుని అందంగా కనిపించమని మనకు, చీర విప్పి భార్యల అందాలను ఆస్వాదించమని భర్తలకూ వరమిచ్చినందుకు...'' అంది స్టెల్లా ఓసారి చీరలో ఉన్న తన అందాన్ని అద్దంలో చూసుకుంటూ.

☆

## అదితి ఇష్టాలు

**తాము నటించిన చిత్రాలు బాక్సాఫీస్ దగ్గర బోల్తాపడినా ఊహించని పేరుప్రఖ్యాతులు కొంత మంది తారల ఖాతాలో జమ అవుతుంటాయి. మోడల్‌నించి అమ్మగా, ఆ తరువాత హీరోయిన్‌గా తన జీవిత ప్రస్థానాన్ని కొనసాగించిన అదితి గోవిత్రికర్ మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తోంది. 16డిసెంబర్ చిత్రంతో తన బాలీవుడ్ అధ్యాయానికి శ్రీకారం చుట్టిన అదితికి ఆ చిత్రం అంతగా సంతృప్తినివ్వలేదు. అయితే ఆ చిత్రంలో నటనకు అందరి ప్రశంసలూ దక్కాయి. ఇప్పుడు నటిస్తున్న సోచ్ తనకి మంచి పేరు తెస్తుందంటోంది.**

